# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



**విలేకర్లు కావలెను**

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :444 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం 22 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భూసేకరణ వేగం పెంచండి

### ఆర్ఆర్ఆర్ ప్రగతిపై ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజా గొంతుక డెస్క్**

తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

భూములిచ్చే రైతులకు న్యాయం చేస్తూ ఆర్ఆర్ఆర్ భూసేకరణ పూర్తి పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనుల్లో పురోగతిపై సంబంధిత కలెక్టర్లు ఇకపై రోజూవారిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించాలని సీఎం పేర్కొన్నారు.అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఔటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానానికి అనువుగా రహదారుల ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే ప్రదేశాలను ముందుగానే గుర్తించి నిరంతరం సాఫీగా ప్రయాణాలు సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. భవిష్యత్తు అవసరాలే ప్రాతిపదికగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఈ రోడ్ల ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ఆర్ఆర్ఆర్ కింద ఉత్తర భాగం సంగారెడ్డి %-% భువనగిరి %-% చౌటుప్పల్ మార్గంలో భూసేకరణ దాదాపుగా పూర్తి కాగా, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలోని (చౌటుప్పల్-ఆమన్‌గల్ -షాద్ నగర్ -సంగారెడ్డి (189.20 కి.మీ.)మార్గానికి సంబంధించి భూ సేకరణ,అలైన్‌మెంట్ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ సూచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేసి త్వరగా అందజేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సీఎం చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్యాచార ఘటనపై సీబీఐ త్వరితగతిని దర్యాప్తు చెయ్యాలి

### క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీ



**ప్రజా గొంతుక డెస్క్**

కోల్కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల హృదయాలను కలిచివేస్తోంది. ఆస్పత్రిలో అత్యంత క్రూరంగా వైద్యురాలు హత్యాచారానికి గురి కావడంతో మానవత్వం ఉన్న ప్రతివారి హృదయాలను చలింపచేస్తోంది. ఇప్పటికే వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక తాజాగా క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీ దంపతులైతే ఏకంగా ప్రత్యక్ష నిరసనల్లో పాల్గొని న్యాయం కోసం గొంతెత్తారు. బుధవారం వైద్యుల చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని.. వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గంగూలీ మీడియాతో మాట్లాడారు.. కోల్కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సీబీఐ త్వరితగతిని దర్యాప్తు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఈ మధ్య ఇలాంటి కేసులు భయంకరంగా జరుగుతున్నాయని వాపోయారు. బాధితురాలికి న్యాయం జరగాలి.. ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో గంగూలీతో పాటు భార్య డోనా గంగూలీ కూడా వెంట నడిచారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు కు భారీ ఊరట

**ప్రజా గొంతుక డెస్క్**



ఓటుకు నోటు కేసు లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు భారీ ఊరట లభించింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని వైసీపీ నేత ఆళ్లరామకృష్ణారెడ్డి వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం డిస్మిస్ చేసింది. రాజకీయ కక్ష్య సాధింపులకు న్యాయస్థానాన్ని వేదికగా చేర్చుకోవద్దంటూ పిటిషనర్ రామకృష్ణారెడ్డిని జస్టిస్ సుందరేశ్ ధర్మాసనం మందలించింది. ఆ మేరకు ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ అత్యున్నత న్యాయస్థానం తాజాగా తీర్పు వెలువరించింది.

## ఉన్నతస్థాయి విచారణ జరపాలి

**ప్రజా గొంతుక డెస్క్**



: అచ్యుతాపురం ఎస్ఈజెడ్లో

రియాక్టర్ పేలుడు ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మంచి వైద్య సదుపాయాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.”అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్లో ఉన్న ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు కారణంగా పలువురు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మరణించినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నాను. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎల్జీ పాలిమర్స్ బాధితులను ఆదుకున్న తరహాలోనే ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నాను. గాయపడి చికిత్స పొందుతున్న వారికి ఉచితంగా ఉత్తమ వైద్యం అందించాలి. వారు కోలుకునేంతవరకూ ఆర్థిక సహాయం చేయాలి. మా పార్టీ నాయకులతో కూడిన బృందం అక్కడ పర్యటించి, బాధితులకు తోడుగా నిలుస్తుంది. ఈ ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి. మళ్లీ ఇలాంటివి జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలి.” అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిలుగా...

**ప్రజా గొంతుక డెస్క్**



కేంద్రమంత్రి కిషన్రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలి దశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు.

## హైడ్రా కూల్చివేతలపై కిషన్ రెడ్డి ఫైర్

**ప్రజా గొంతుక డెస్క్**



హైడ్రాపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. అది హైడ్రానా?.. హైడ్రామానా? అంటూ దుయ్యబట్టారు. అప్పుడు అనుమతులు ఇచ్చి.. ఇప్పుడు కూల్చివేతలు ఏంటని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా స్థలాలను కాపాడాలి.. కానీ, కూల్చివేతలు సరికాదన్నారు. రియల్టర్లను కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరిస్తోందని కిషన్ రెడ్డి ఫైరయ్యారు.

కాగా.. హైదారాబాద్ లో అక్రమ కట్టడాలపై నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. దీంతో నగరంలోని బఫర్ జోన్ లోని అక్రమ కట్టడాలను హైడ్రా నిర్ధాక్షణంగా కూల్చివేస్తోంది. ఈ క్రమంలో కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ ను కూడా హైడ్రా కూల్చివేసేందుకు సిద్ధమవ్వగా.. ప్రదీప్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు.

ఫామ్ హౌస్ ను కూల్చివేయొద్దని పిటిషన్ లో కోరాడు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. హైడ్రా కూల్చివేతలపై వివరాలు అందజేయాలని ప్రభుత్వ లాయర్ ఆదేశించారు. డాక్యుమెంట్లన పరిశీలించి.. నిబంధనల ప్రకారమే హైడ్రా నడుచుకోవాలని సూచించింది. రేపటివరకు కూల్చివేతలు చేపట్టవద్దని ఆదేశించింది.

## తప్పు జరిగితే కూల్చివేతకు దగ్గరుండి సహకరిస్తా”

**ప్రజా గొంతుక డెస్క్**



అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తనకు ఏ ఇబ్బందీ లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తన పేరుమీద ఎలాంటి ఫాంహౌస్ లేదని చెప్పారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు తాను చేసినా, కాంగ్రెస్ వాళ్లు చేసిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. “నా మిత్రుడికి ఉన్న ఫాంహౌస్ ను లీజుకు తీసుకున్నా. తప్పు ఉండి కూల్చివేస్తే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎఫ్టీఎల్, బఫర్జోన్లో ఉంటే నేనే కూల్చివేయిస్తా. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. మంత్రులు, కాంగ్రెస్ నేతలు కట్టిన ఫాంహౌస్లు చూపిస్తా. మంత్రి పొంగులేటి, నేతలు కేవీపీ, పట్నం మహేందర్రెడ్డి, సుఖేందర్రెడ్డికి ఎఫ్ఎల్ పరిధిలో ఉన్నాయి. సీఎం రేవంతు కూడా ఫాంహౌస్ ఉంది. తప్పు జరిగితే కూల్చివేతకు దగ్గరుండి సహకరిస్తా” అని కేటీఆర్ అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన జడ్జి

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)//షేక్ షాకిర్///నాగార్జున సాగర్ నియోజక వర్గం//నిడమనూరు//**



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగావిధులు నిర్వహిస్తున్న టి. స్వప్న ప్రసవం కోసం.భద్రాద్రిజిల్లా కొత్తగూడెంలోని మాతా శిశు సంరక్షణ.కేంద్రంలోఅడ్మిట్ అయి ఆదివారం ఆడబిడ్డకు జన్మనిచ్చారు.వైద్య సిబ్బంది పనితీరు పట్ల ఆమె సంతోషం.వ్యక్తంచేశారు.మంగళవారం ఆమె డిశ్చార్జి అయ్యారు.ఆసుపత్రి అంటే పునర్జన్మ ఇచ్చే దేవాలయం అనిఅన్నారు.ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలపై కలెక్టర్ కినివేదిక ఇస్తానన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను క్రిమిలేయర్ (సంపన్న శ్రేణి) లోకి తీసుకురావాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

**షాద్ నగర్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్**

**భారత్ బంద్ కు బీఎస్పీ మద్దతు**



**ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎస్సీ ఎస్టీలలో క్రిమిలేయర్ తీసుకురావాలనడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని షాద్ నగర్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. నేడు జరుగుతున్న భారత్ బంద్ కు బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోని మనువాద అగ్రకుల పార్టీలన్నీ వారి అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఎస్సీ-ఎస్టీలను విభజించి బలహీనపరిచేందుకు జరిగిన కుట్రలో భాగమే ఎస్సీ ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ ప్రస్తావన అని ఆరోపించారు. ఆర్టికల్ 341కి విరుద్ధంగా రిజర్వేషన్లు రాజకీయ ప్రమేయానికి వీలు కల్పిస్తూ రాష్ట్రాలకు అధికారం కల్పించిందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దీనిపై అప్పీల్ చేస్తామన్నారు. భారత్ బంద్కు అన్ని వర్గాలు సహకరించాలని దొడ్డి శ్రీనివాస్ కోరారు..

# ఈనెల 26 న జరిగే డా: బెల్లయ్య నాయక్ ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయండి

**బంజారుల గోర్ బోళీ మాతృ భాష ను అధికారికంగా రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 8 లో చేర్చాలి**

**లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ నాగేందర్ నాయక్**



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: డాక్టర్ బెల్లయ్య నాయక్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ నాగేందర్ నాయక్ అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారం కరపత్ర ఆవిష్కరణ చేసి విలేకరుల సమావేశంలో

మాట్లాడుతూ ఈనెల 26 తేదీన ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు జరిగే ఆత్మీయ సమ్మేళనం మరియు ట్రై కార్ చైర్మన్ గా నూతనంగా నియమించబడిన డాక్టర్ బెల్లయ్య నాయక్ సన్మాన సభను బంజారా నాయకులు, విద్యార్థి నాయకులు, ఉద్యోగులు, మేధావి నాయకులు,యువకులు, వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క బంజారా బిడ్డలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.అలాగే బంజారాల మాతృభాష అయినటువంటి గోర్ బోళీ నీ రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 8లో అధికార భాషగా చేర్చాలని ఈ నెల 26 న జరిగే సమావేశంలో దీని గురించి చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేయడం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు ,ధరావత్ మంగ్తా నాయక్, లాలూ నాయక్ ,సుమన్ నాయక్ బహుజన శ్రామిక రాజ్యం నాయకులు ,చామకూరి నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకించడం అంటే సుప్రీంకోర్టు తీర్పు ను ధిక్కరించడమే

**వర్గీకరణ తో ఎస్సీ సామాజికవర్గం లోని అన్ని కులాలకు సమన్యాయం**

**బీఎస్పీ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుంది**

**యెంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ రోజు కొన్ని కుల సంఘాలు భారత్ బంద్ కు పిలుపు ఇవ్వడం వాటికి మద్దతు తెలిపిన బీఎస్పీ పార్టీకి ఇది పూర్తిగా అత్యున్నత న్యాయస్థానం అయినా సుప్రీం కోర్ట్ తీర్పును వ్యతిరేకించడం అనిఎస్సీ వర్గీకరణ తో ఎవరికి నష్టం జరగదు అని వర్గీకరణ తో ఎస్సీ సామాజిక వర్గంలోని అన్ని ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని దీన్ని కొన్ని కుల సంఘాలు వారి రాజకీయ స్వలాభం కోసం పక్కతోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారుబహుజనుల పార్టీ బడుగు బలహీనర్గాల కోసం పనిచేసే పార్టీ అని చెప్పుకునే బీఎస్పీ పార్టీ ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని, బీఎస్పీ పార్టీకి మాదిగ మాదిగ ఉప కులాలపైన వున్న కపట ప్రేమ బహిర్గతం అయిందనిఈ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్ట్ తీర్పును అన్ని పార్టీలు సమర్థించాయని ఈ సందర్భంగా తెలిపారు.

# పిల్లలూ.బాగా చదివి కలెక్టర్లు,ఎస్పీలు కావాలి.పొంగులేటి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట పిల్లలూ.ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి.మంచిగాచదువుకుంటున్నారాఏమైనా ఇబ్బందులు ఉన్నాయా మేము ఎవరో తెలుసు కదా. చెప్పండి. మీ సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తాం. బాగా చదువుకోండి మరి"అంటూ.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విద్యార్థులతో అన్నారు. అశ్వారావుపేట మండలం సున్నం బట్టి గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలను తనిఖీ చేశారు.ప్రాంగణమంతా కలియతిరిగి, వంటగది,విద్యార్థుల గదులు పరిశీలించారు. అనంతరం పిల్లలతో కాసేపు మాట్లాడారు. ఆ వివరాలు ఇలా. మీ కలెక్టర్,ఎస్పీ సార్ మాదిరి ఉన్నతంగా నిలవాలి.మీకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి మీ కలెక్టర్ విగ్నేష్ వీ.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ మాదిరిగా మంచి ఉన్నత స్థానాల్లో ఉండాలని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు.మేమెవరమో తెలుసు కదా.అరేయ్ పిల్లలూ.నేను తెలుసు కదా అని పిల్లలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రశ్నించారు. దీంతో చాలామంది వో.. తెలుసంటూ తలలూపారు. ఆ తర్వాత మంత్రి పొంగులేటి ఎంపీ రఘురాంరెడ్డిని, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను,కలెక్టర్,ఎస్పీలను పిల్లలకు పరిచయం చేశారు.మాకు బెడ్ షీట్లు,బంగాళదుంప కూర కావాలి.తమకు బెడ్ షీట్లు,పరుపులు లేవని.అందరికీ పూర్తిస్థాయిలో అందలేదని విద్యార్థులు మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి ఎదుట వాపోయారు. దీనికి మంత్రి,ఎంపీ స్పందిస్తూ తప్పకుండా ఈ సమస్యలు పరిష్కరిస్తామని.మీరు బాగా చదువుకోవాలి అని వారు సూచించారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని,ఆర్ గ్యారంటీల అమలకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ దొరల పాలన చేసిందని ఏ ఒక్కరిని పట్టించుకోలేదని మార్పు రావాలని నేర్పంతో ఈ రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చూసి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఈనాడు వాడు దాటినాక ఓడ మల్లయ్య లాగ వ్యవహరిస్తున్నాడని ఆయన అన్నారు. మీ జిల్లాలో 57,000 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అందులో రెండు లక్షల వారు 11,000 మంది మాత్రమే ఉన్నారని ఇంకా వేలాది మంది రైతులు ఉన్నారని వారికి రేషన్ కార్డు ఆధార్ కార్డు పహాని నకాలని అనేక కథలు చెబుతున్నారని వారన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు ఇచ్చింది లేదు ఈ ప్రభుత్వం వచ్చినంక కూడా ఇచ్చింది లేదని ఇప్పుడు రేషన్ కార్డుతో ఆంక్షలు పెట్టడం అంటే దీని ఉద్దేశం ఏంటని ఆయన అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలని అమలు చేయాలని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడి తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం మండల నాయకులు గొంది ముయ్యన్న. పిడిఎస్యు మండల నాయకులు ఇర్ఫా రాజేష్.సురేష్.స్వరూప్.తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా జూనియర్ డాక్టర్ మౌమిత పై అత్యాచారం, హత్యపై సూర్యాపేట పాస్టర్స్ తీవ్ర ఖండన

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవరెండ్ పి. జాన్ మార్క్

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ ఇరుగు సంసోను

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రంలోని పాతర్ల పహాడ్ ఎక్స్ రోడ్డు నందు బేతెస్థ ప్రార్థన మందిరం (డబ్ల్యూ. యం. ఈ) చర్చ్ పాస్టర్ ఆత్మకూర్ (యస్ ) మండల పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. గుంటూరు శాంతాయ్య ఆధ్వర్యంలో ఇటీవల కలకత్తా లో జూనియర్ డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యపై తీవ్ర నిరసన సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ సంఘీభావం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులుగా డబ్ల్యూ యం ఈ ఉమ్మడి రాష్టాల డైరెక్టర్, పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, గౌరవ సలహాదారులు రెవ. మిట్టగడుపుల హాజర్య, రెవ. బొక్క ఏలీయా రాజు, రాజ బాబు లు పాల్గొని మాట్లాడారు, అతిథులుగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఇరుగు సంసోను అతిథుగా పాల్గొని మాట్లాడుతూ కలకత్తా మహానగరం ఆర్.జి.కర్. మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ట్రైనీ అయిన జూనియర్ డాక్టర్ మౌమిత ను ఆగష్టు 9, 2024న దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయబడిందనీ. ఆమె నిర్జీవమైన శరీరం కళాశాల క్యాంపస్లో కనుగొనబడిందనీ, ఇది భారతదేశం అంతటా ఆగ్రహం మరియు దుఃఖాన్ని రేకెత్తించిందనీ.ఈ దారుణమైన నేరం మహిళలు మరియు వైద్య నిపుణుల భద్రత గురించి జాతీయ చర్చను తీవ్రతరం చేసింది, ఈ విషయంపై విస్తృతం గా ప్రజలు, స్వచ్ఛంద ప్రజా సంఘాలు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు న్యాయం కోసం డిమాండ్లు చేస్తునప్పటికి ఇప్పిటికి ఆమె కుటుంబానికి న్యాయం జరుగకపోవడం దారుణం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ ఇంజమూరి గాబ్రియేల్,ప్రధాన కార్యదర్శి రెవ. డా ధరవత్ లాకు నాయక్, ట్రెజరర్ రొంపికుంట్ల స్పర్జన్ రాజు,నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బానోత్ శామ్యూల్,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్ పాల్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిష్టఫర్, రెవ. టి. కిరణ్ బాబు,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ నకిరేకంటి సైమన్, పాస్టర్ బానోత్ సుధాకర్, సైదా నాయక్,మామిడి క్రిష్టఫర్,పిట్టల సమూయేల్, పాస్టర్ పి. సంజీవ, పాస్టర్ బొల్లెద్దు మోసేతదితరులు పాల్గొన్నారు

# భీమ లింగం కత్వను.పరిశీలించిన. కలెక్టర్ హనుమంతు కే జెండా గే.

**వలిగొండ ఆగస్టు 21 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండలంలోని సంగెం.. గ్రామం వద్ద. భీమ లింగం కత్వ బ్రిడ్జిని బుధవారం భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండాగే పరిశీలించారు మూసి పరివాహక ప్రాంతం.. ఉప్పొంగితే భారీ గేట్లు. పెట్టి. రాకపోకలను బందు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వలిగొండ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ఐ కరుణాకర్ రెడ్డి ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్లు. రాపోల్ కుమార్ మంటి రమేష్ సిబ్బంది ముత్యాలు.తదితరులు పాల్గొన్నారు

# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా

## తాటికొండ రవికిరణ్

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 21/08**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ రవికిరణ్ ను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తునట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ ప్రకటించారు తాటికొండ రవికిరణ్ బీజేవైఎం గ్రామ అధ్యక్షుడిగా మండల అధ్యక్షునిగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా వరంగల్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నాలుగవ డివిజన్ ఇంచార్జి గా భూపాలపల్లి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ గా పార్టీకి సేవలు అందించారు అంతేకాకుండా 2109 స్థానిక ఎన్నికలలో తాహరాపూర్ గ్రామ సర్పంచ్ గా తన సతీమణిని గెలిపించుకున్నారు సర్పంచ్ పదవి కొనసాగుతూనే మండల జడ్పిటిసిగా పోటీచేసి ఓడిపోయారు అంతేకాకుండా వివిధ మున్సిపల్ ఎన్నికలలో డివిజన్ ఇంచార్జిగా పనిచేసే బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ తనని రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు సహకరించిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిసత్యపాల్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ,బీజేవైఎం రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల నాయకులకు నాతోపాటు పార్టీకోసం పనిచేసే శ్రేయోభిలాషులకు శాయంపేట మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను పార్టీ కోసం పని చేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

# వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి వెంకటాపురం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య గారు ఇచ్చిన భారత్ బంద్ పిలుపులో భాగంగా ఈరోజు బుధవారం నాడు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వెంకటాపురం మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముందుగా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వర్గీకరణ వద్దు కలసి ఉంటే ముద్దు మాలల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నిరసన వ్యక్తం తెలియజేశారు అనంతరం మాల మహానాడు అధ్యక్షులు సాధనపల్లి చిట్టిబాబు సీనియర్ నాయకులు కాలువ సుందర్ రావు మాస్టర్ రిటైర్డ్ వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని భారత దేశంలో అన్ని రాష్ట్రాల ఎంపీలతో చర్చించి నిర్ణయం చేయవలసి ఉండగా అలా చేయకుండా






ఏడుగురు జడ్జిలతో ఒక కమిటీ వేసి నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని వారు అన్నారు. ఇలాంటి తీర్పు వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్ర ఉందన్నారు రాష్ట్రాలకు వర్గీకరణ చేసే పూర్తి హక్కు ఉందని చెప్పించి రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని. తెలంగాణ ముఖ్యమంత్రి వర్గీకరణ చేయడంలో మా ప్రభుత్వం ముందుంది అంటున్నారని జనాభా ప్రాతిపాదికన వర్గీకరణకు ముందున్న తెలంగాణ ముఖ్యమంత్రి పదవి ఎస్సీ బీసీ లకు చెందే విధంగా వర్గీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఖ్య ఆదినారాయణ లకుమల్ల మోహన్ రావు మోతుకూరి రాజు యన్నమల్ల రవి గుండమల్ల రమేశ్ యన్నమల్ల రమణయ్య సాధనపల్లి శ్రీనివాస్ శెట్టిపల్లి రమేష్ గూటం రాధాకృష్ణ తోటమల్ల మహేష్ మంచాల సాయి మర్రి చంద్రరావు సిహెచ్ లక్ష్మీనారాయణ రావుల నరసింహారావు చిక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన

## యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



**మండలం లోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి గారు పరమపదించగా బాధిత కుటుంబ సభ్యులను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల ప్రశాంత్ రెడ్డి బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో నీర్మాల రత్నం,సంకటి ఎల్లయ్య, కంతిరి రాజు,శాగ శివయ్య,సంకటి రమేష్,శివ,ఎల్లయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.**

# పి ఆర్ టి యు టి జి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**




నేడు ప్రోగ్రెస్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ దోమ మండల శాఖ ఆధ్వర్యంలో కిష్టాపూర్, బడెంపల్లి, దాదాపూర్,దోమ, మోత్కూర్,ఐనాపూర్, బొంపల్లి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. అమర్నాథ్ సార్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. కేశవులు, కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బదిలీలు, ప్రమోషన్స్ ను విజయవంతంగా పూర్తి చేయించిన రాష్ట్ర శాఖకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి. 2022 జులై నుండి రావాల్సిన నాలుగు పెండింగ్ డి ఎ లు మంజూరు చేయాలి. 50% ఫిట్మెంట్ తో పి ఆర్ సి నీ ప్రకటించాలి. 10,11 జి. ఓ లను మర్చి బీఈడీ అర్హత గల ఎస్ జి టి ఉపాధ్యాయులందరికి టీఎస్ హెచ్ఎం గా అవకాశం కల్పించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్స్ స్కీమును అమలు చేయాలి. ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర భాద్యులు గోపాల్, కృష్ణయ్య, జిల్లా భాద్యులు వేణుగోపాల్, భీమ్యానాయక్,ఎల్లారెడ్డి భీమయ్య,వెంకటయ్య,వీరప్ప,యాదగిరి ,కృష్ణం గౌడ్,రాజేష్ , రాజ్ కుమార్, చైతన్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానము కార్యక్రమములో పాల్గొన్న కేవిపిఎస్,యంఆర్ పిఎస్,నాయకులు

**(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)//షేక్ షాకీర్//నాగార్జున సాగర్ నియోజక వర్గం//కొత్తపల్లి//**



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కొత్తపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బూడిద విజయ్ కోటమ్మ కుమార్తె బూడిద స్వాతి ప్రధానం లో పాల్గొని ఆశీర్వదించిన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకుడు బొజ్జ చిన్న మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు,మాల మహానాడు రాష్ట్ర నాయకులు నామ లింగయ్య ,ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి మండల నాయకులు గార్లపాటి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నిత్యం నరకం

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 21/08**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని చుట్టూ పక్కల గ్రామాలలో గత రెండు నెలలుగా కుక్కల బెడద ఎక్కువైపోయింది నెల క్రితం అంగడి బజార్లో కుక్కలు దాడి చేసి పదిమందికి పైగా తీవ్రంగా కరిచి దాడి చేశాయి రోడ్డువెంట నడిచే పదాచారులను, ద్విచక్ర వాహనదారులను, స్కూల్ కి వెళ్లే పిల్లలను గ్రామస్తులను తీవ్రంగా కరుస్తు దాడి చేస్తున్నాయి గత నెల రోజుల్లో 15 మందికి పైగా గాయాలపాలయ్యారు గురువారం ఉదయం వంగరి రాజు విజయ దంపతుల కుమారుడు శివసాయిపై ఈరోజు ఉదయం శాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ముందు పిల్లలతో ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేసి చేతి వ్రేలుని కొరికాయి దీంతో మండల ప్రజలు నిత్యం పిచ్చి కుక్కల దాడులనుండి నరకం అనుభవిస్తున్నామని కావున మండల పంచాయతీ గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా కుక్కల బెడద నుండి రక్షించాలని తగు చర్యలు తీసుకొని పిచ్చికుక్కల నుండి కాపాడాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు

# ఘనంగా ఎస్సై రమేష్ బాబు

## జన్మదిన వేడుకలు...

**ప్రజా గొంతుక /కేసముద్రం /ఆగస్టు/ 21**



కేసముద్రం మండల కేంద్రంలో నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు జన్మదిన వేడుకలను బుధవారం నాడు కేసముద్రం పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మరియు పాత్రికేయులు కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో మొక్కలను నాటి అభిమానాన్ని చాటారు. అనంతరం ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ..కేసముద్రం మండలానికి గతంలో ఎస్సై రమేష్ బాబు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి,కూన శ్రీను,రేవంత్,రవిచంద్ర,జగన్,దామోదర్,యాకన్న,ఉమేష్,చారి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు...

# దుండగుల్ని కఠినంగా శిక్షించాలి డా.ఎం.రాజీవ్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- వైద్య కళాశాల విద్యార్థినిని అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగుల్ని కఠినంగా శిక్షించాలని డా.ఎం.రాజీవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కలకత్తాలో వైద్య కళాశాల విద్యార్థినిపై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ట్రైని డాక్టర్ పై పాశవికంగా హింసించి, అత్యాచారం చేసి, హత్య చేయడం సిగ్గు చేటు డా.ఎం.రాజీవ్ అన్నారు. కేంద్రం ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం దోషుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాల్సింది పోయి ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడం తప్ప మరొకటి చేయడం లేదన్నారు. ప్రధాని మోదీ ఎర్రకోటపై జెండా ఎగరేసి మాట్లాడుతాడు తప్ప.. నేరస్తుల్ని పట్టుకొని ఎన్ కౌంటర్ చేయడం లేదన్నారు. జరిగిన సంఘటనను రాజకీయంగా వాడుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తుందే కానీ భాధితుల పక్షాన నిలబడడం లేదని విమర్శించారు. సభ్యసమాజం తలదించుకునేలాగా జరిగిన సంఘటనను మానవత్వం ఉన్న ప్రతిఒక్కరు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో ఉన్న విద్యార్థినిపై దారుణం జరిగిందని, ప్రస్తుత సమాజంలో విధుల్లో ఉన్నవారికే రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహించడం శోచనీయమని, సెమినార్ హాల్లో అత్యాచారం జరిగితే కళాశాలలో ఎవరికీ తెలియదు అన్నట్లు వ్యవహరించడం పలు అమానాలకు తావిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రమాని నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని అయన డిమాండ్ చేశారు.

# జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక




**ప్రజాగొంతుక/ కేసముద్రం /ఆగస్టు/ 21**

జన విజ్ఞాన వేదిక కేసముద్రం మండల సమావేశం బుధవారం కల్వల జెడ్. పి. హెచ్. ఎస్. ఆవరణము లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, సెల్ఫ్ రిలయన్స్ కోసం సైన్స్ అని సైన్స్ గొప్పదనాన్ని వివరించాడు. జన విజ్ఞాన వేదిక ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను పాలద్రోలడానికి అను నిత్యము పోరాడుతున్నది అని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు శ్రీ చిర్ర యాకాంతంగౌడ్ నేటి తరం విద్యార్థుల



భవిష్యత్తు సైన్స్ తో ముడిపడి ఉన్నదని, నేటి సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మా వంతు కృషి చేస్తామని వివరించడం జరిగింది. మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు నరేందర్ వార్షిక నివేదిక ను ప్రవేశ పెడుతూ హెూళీ, బతుకమ్మ, చెకుముకి లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అనంతరం మండల శాఖ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీ చిర్ర యాకాంతంగౌడ్ గారు, ప్రధాన కార్యదర్శి గా శ్రీ బండారు నరేందర్, కోశాధికారి గా శ్రీ గాడుదుల. మోహనకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా శ్రీ గనె, యాదగిరి, చందా గోపి చెకుముకి కన్వీనర్ గా నన్నపు రాజు. నర్సింహారాజు, సమతా కన్వీనర్ గా గనె పావన తదితరులను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# అనుముల తహసిల్దార్ ని సన్మానించిన

## గడ్డం జయమ్మ మాజీ ఎంపిటిసి గడ్డం రమణయ్య



(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గ ప్రతినిధి) షేక్ షాకీర్//హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం తహసిల్దార్ వజ్రాల జయశ్రీ 2024 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారిణిగా ఎన్నికైనందున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గడ్డం జయమ్మ మాజీ ఎంపీటీసీ గడ్డం రమణయ్య డైరెక్టర్ మిర్యాలగూడ చేనేత సహకార సంఘం రాపోలు వాసు పద్మశాలి యువజన సంఘం కార్యదర్శి జిల్లా తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు ధర్నాను విజయవంతం చేయాలి

## మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 21/08**

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను దగా చేస్తున్నదని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆరోపించారు రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని గురువారం మండల కేంద్రంలో కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు రైతులతో ధర్నా చేయనున్నట్లు తెలిపారు ఈ ధర్నాలో గండ్ర దంపతులు పాల్గొంటారని చెప్పారు. మండలంలోని బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో

## లక్ష పుష్పార్చన,సామూహిక కుంకుమార్చన



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోశ్రావణమాసం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన మరియు సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవోపేతంగా వివిధ రకాల 21 రకాల పూలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వినియోగ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.అనేక మంది భక్తులు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి దర్శించుకున్నారు.వాసవి మాత ట్రస్ట్ యొక్క నూతన భవనం గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, బుద్ధ రమేష్, పజ్జూరి లక్ష్మీ నరసయ్య,మహంకాళి హరిశ్చంద్ర గుప్తా,బిజ్జాల నవీన్ కుమార్,జైన రమేష్,అయిత శ్రీనివాస్,అరుగుల శ్రీనివాస్,రామిని రాజేశ్వర్, పుల్లూరి శ్రీనివాస్,పజ్జూరి జయహరి,గట్టు వెంకటేశ్వర్లు,యాంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జన్వాడ భూములన్నీ కేటీఆర్‌వే.. ఎవరినైనా సరే వదిలే ప్రసక్తే లేదు

**కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



తన పేరుమీద ఎలాంటి ఫాంహౌస్ లేదని, తన మిత్రుడికి ఉన్న ఫాంహౌస్‌ను లీజుకు తీసుకున్నానని మాజీ మంత్రి,ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ స్పందించారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ జన్వాడ భూములన్నీ కేటీఆర్‌వేనని, ఇందులో ఎలాంటి అనుమానమూ అవసరం లేదని తెలిపారు. కేటీఆర్‌కు పౌరుషం ఉంటే ఫాంహౌస్‌ని కూలగొట్టాలని కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ అన్నారు. ఎఫ్టీఎల్‌లో ఉన్న ఎవరినైనా వదిలే ప్రసక్తే లేదని, సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. హైడ్రాకు మంచి పేరు వస్తుందని విగ్రహాల పేరుతో కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారని అయన చెప్పారు.కేటీఆర్, హరీశ్ రావు శకం ముగిసిందని, బీఆర్ఎస్ పార్టీ కూలిపోయే పరిస్థితిలో బీజేపీని పట్టుకొని వేలాడుతోందని కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ తెలిపారు. దురాక్రమణకు గురైన ప్రభుత్వ ఆస్తులని హైడ్రా కాపాడుతుందని స్పష్టం చేశారు. లక్ష చదరపు అడుగుల్లో ఫాంహౌస్ ఉందని, ఎవరైనా భూములను లీజుకు తీసుకుంటారని అయన అన్నారు. కానీ, కేటీఆర్ మిత్రుడి ఫాంహౌస్‌ని లీజుకు తీసుకున్నానంటూ కొత్త డ్రామాకు తెర లేపారని చెప్పారు. అది కేటీఆర్ ఫాంహౌస్ అని పోలీసులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. అక్రమ కట్టడమని రేవంత్ రెడ్డి ఎన్జీటీకి వెళ్తే అరెస్ట్ చేశారని, జన్వాడ ఫాంహౌస్ భూములన్నీ కేటీఆర్ సతీమణి శైలిమ పేరు మీద ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నేత అంతటి మల్లేష్ చెప్పారు.

# సెప్టెంబర్ 1న చలో. భువనగిరి

**వలిగొండ ఆగస్టు 21 ప్రజా గొంతుక ప్రతినిధి**




సెప్టెంబర్ 1న చల్లో భువనగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధ మల్ల. మల్లమ్మ అన్నారు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు అలాగే సెప్టెంబర్ 1న జరిగే ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరుగు చైతన్య యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైకుల ర్యాలీ ఉంటుందని ప్రతి ఉద్యమకారుడు చైతన్య యాత్ర విజయవంతం కోసం పనిచేయాలని ఆమె అన్నారు

# సి ఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (21):ఈ రోజు మంగపేట మండలంలోని రైతు వేదిక వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు, రెండు లక్షల రైతు రుణ మాఫీ పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మతో ధర్నా కార్యక్రమం నిర్వహించి, రైతు వేదిక ముందు బైటాయించారు,దిష్టి బొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేస్తే ఊరుకోమని రైతులకు అండగా బీజేపీ ఉంటుందని, రుణ మాఫీ చేయకుంటే ఇంకా పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్, జిల్లా కార్యదర్శి లింగం పల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రతాప్ చల్లా రాంకీ, మండల నాయకులు పోదేం సుధాకర్,బీజేవైఎం మండల అధ్యక్షులు రాజేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ జిల్లా నాయకులు పగిడిపల్లి చంద్రం, మండల కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంబటి నవీన్ బీజేవైఎం శివ తదితరులు పాల్గొన్నారు



# ‘ఆదిత్య’ సహకారంతో లస్మక్కపల్లిలో హెల్త్ క్యాంప్

**- యువకుడు ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**- ఉచిత వైద్య శిబిరం విజయవంతం..పెద్ద సంఖ్యలో హాజరైన జనం**

**ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట టౌన్ :-**



వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో బుధవారం ప్రశాంత్ పటేల్ మద్దుల ఆధ్వర్యంలో ‘ఆదిత్య’ ఆస్పత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ హెల్త్ క్యాంపునకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రస్తుతం ‘సీజనల్’, ‘వైరల్’ వ్యాధుల ముప్పు పొంచిన నేపథ్యంలో ఊరి ప్రజలు బాగుండాలనే మంచి ఆలోచనతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన ప్రశాంత్‌ను గ్రామస్తులు అభినందించారు



### సేవా మార్గంలో ప్రశాంత్

తన ఊరు బాగుండాలనే ఆలోచనతో ప్రశాంత్ సేవా మార్గంలో ముందుకెళున్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన గళాన్ని వినిపిస్తూనే.. పరిష్కారానికి తన వంతు కృషి, ప్రయత్నాలు ప్రశాంత్ చేస్తున్నారు. కొవిడ్ విపత్కర పరిస్థితుల నుంచి మొదలుకుని నేటి వరకు..భవిష్యత్తులోనూ సేవా మార్గంలోనే ఉంటానని ప్రశాంత్ వెల్లడించారు. కరోనా సమయంలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ మొదలు..గ్రామంలోని రోడ్డు సమస్య, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. లస్మక్కపల్లి చెక్ డ్యాం బాగు చేయాలని తన గళాన్ని వినిపించారు. గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరు వైపులా ఉన్న చెట్లు రోడ్డును కమ్మేసినట్టు ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని భావించిన ప్రశాంత్..ఇటీవల తన సొంత డబ్బుతో వాటిని తొలగించారు. రోడ్డు మార్గంలో మొరం సైతం పోయించి... స్వయంగా ఆయనే చదును చేసి ప్రజలు వెళ్లే ‘దారి’ బాగుండాలని పనులు చేశారు.

### శభాష్..ప్రశాంత్

లస్మక్కపల్లి గ్రామానికి రవాణా సదుపాయాలు లేవు. ప్రైవేటు వాహనాల ద్వారానే జమ్మికుంట పట్టణానికి లేదా కరీంనగర్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో జనం అనారోగ్యం బారిన పడితే వారి వ్యాధులు నయం చేయడంతో పాటు పలు విషయాల పట్ల అవగాహన కల్పించాలని ప్రశాంత్ సంకల్పించారు. జమ్మికుంట పట్టణంలోని ‘ఆదిత్య’ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వారిని సంప్రదించి..తమ గ్రామంలో ఫ్రీ హెల్త్ క్యాంపు నిర్వహించాలని కోరారు. వారు ఓకే చెప్పడంతో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసి..బుధవారం క్యాంపు సక్సెస్ కావడంలో కీలక పాత్ర పోషించారు.

### వ్యాధుల పట్ల అవగాహన కల్పించిన ‘ఆదిత్య’ వైద్యులు

ప్రస్తుత వానాకాలం నేపథ్యంలో ‘సీజనల్’, ‘వైరల్’ వ్యాధుల ముప్పు పొంచి ఉన్నదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు సూచించారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా ప్రజలకు తగు వైద్యం అందించారు. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ‘ఆదిత్య’ వైద్యులు ప్రజలకు తెలిపారు. వైరల్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ‘ఆదిత్య’ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ఎండి ఫిజీషియన్, విజేతరెడ్డి చాతి వైద్య నిపుణులు, పి సుందరి గైనకాలజిస్ట్ పేషెంట్స్‌కు తగు వైద్యం అందించారు. మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, వారికి తగు వైద్య సూచనలు ఇవ్వడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందజేశారు. ‘ఆదిత్య’ ఆస్పత్రి సిబ్బంది గ్రామస్తులకు వైద్యులు సూచించిన మందులను ఉచితంగా అందజేశారు. తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ‘ఆదిత్య’ ఆస్పత్రి నిర్వాహకులు దేవేందర్‌రెడ్డికి ప్రశాంత్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ ఊరి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలువల శంకర్‌రెడ్డి, మొండయ్య, దాసరపు ఇసాక్, శ్రీను, రమేశ్, మురళి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హతకు మించి వైద్యం

**వైద్యం వికటించి ఆస్పత్రి పాలైన వ్యక్తి....**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం..**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైద్య అధికారులు...**



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) ఆగస్టు 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామ పంచాయతీలోని ప్రజలు అనారోగ్య పాలైతే డాక్టర్ ను సంప్రదిస్తారు వారు నమ్మే దైవం తర్వాత వైద్యుల్ని దేవుడిలా కొలుస్తారు ఎందుకంటే వారు చేసే వైద్యం వల్ల ప్రాణాలు కాపాడుతారని కొన్ని సమయాల్లో వారి ప్రాణాలు ప్రాణంగా పెట్టి వైద్యాన్ని అందిస్తారన్న విషయం తెలిసిందే కానీ కొంతమంది ఇలాంటి అర్హతలు లేకుండా మేము ఆర్ఎంపీలమంటూ పల్లెల్లో తిరుగుతూ వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుతున్నారని ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి వివరాల్లోకి వెళితే చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీలో ఆర్ఎంపీలు పుట్టగొడుగుల పుట్టుకొస్తూ దాదాపు పదిమంది ఇంటింటికి మోటార్ సైకిల్ పై తిరుగుతూ ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యం చేస్తూ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి అయితే గ్రామంలో ఓ వ్యక్తికి ఇద్దరు ఆర్ఎంపిలు చేసిన ఇంజక్షన్ మందులు వలన వైద్యం వికటించడంతో మొదట కొత్తగూడెంలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించే సరికి హైదరాబాద్ ప్రముఖ హాస్పిటల్ కి తీసుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఆ వ్యక్తినీ వైద్యం చేసి ప్రాణాపాయం నుండి కాపాడిన వైద్యులు నిర్ధారించి బంధువులకు ఆర్ఎంపిలు చేసిన ఇంజక్షన్ల వల్లే ఈ పరిస్థితి నెలకొందని డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ గ్రామానికి కూతవేటు దూరంలోనే ఉన్న ఆరోగ్య కేంద్రం లోని వైద్య అధికారులు స్పందించకపోవడం తో స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు డబ్బుల కొరకు అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు బహిరంగ గానే చర్చించుకుంటున్నారు ఈ విషయంపై ఉన్నతాధికారుల స్పందించి గ్రామంలో ఉన్న ఆర్.ఎం.పి లా పై కఠినమైన చర్యలు చేపట్టి వీరి వైద్యం నుండి ప్రజలను కాపాడాలని స్థానికులు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# శంకర్ కి ది బెస్ట్ ఫోటోగ్రఫీ బహుమతి

ప్రజా గొంతుక /ఆంధ్ర ప్రదేశ్





ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శంకర్ కి ది బెస్ట్ ఫోటోగ్రఫీ బహుమతి 185 వ ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన ఫోటోగ్రఫీ నిర్వహించడం జరిగింది ఈ కాంపిటేషన్లో సుమారు 850 ఫోటోస్ రావడం జరిగింది ఇందులో ఐదు సెక్షన్స్ నిర్వహించడం జరిగింది బ్లాక్ అండ్ వైట్ కలర్ నేచర్ జర్నలిజం ట్రావెల్ నిర్వహించడం జరిగింది దీనికి అధ్యక్షత వహించిన తుమ్మ శ్రీనివాస్ రెడ్డి గారు లి వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది ఒక గొప్ప కళాని అంతేకాకుండా మనం తీసిన ఫోటో ఫోటోల కాకుండా ఆ ఫోటో మాతో మాట్లాడేలా ఉండాలని మాట్లాడారు దీనికి ముఖ్యఅతిథిగా మండల బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ శాసనసభ్యులు) వారు మాట్లాడుతూ ఒక ఫోటోగ్రాఫర్ ఫోటోని తీస్తే ఎన్నో అర్థాలను చూపిస్తుందని అన్నారు అంతేకాకుండా పూర్వం ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోలు బ్రతికున్న జీవం లాగానే మిగిలిపోయాను స్వాతంత్ర ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం కార్గిల్ ఉద్యమం వాటిని చరిత్రలో నిలిచిపోయేలాగా ఒక ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోలను వర్ణిస్తూ ఇప్పుడు చెబుతున్నారు అలాగే ఫోటోగ్రఫి కల అనేది చాలా గొప్పది అని వారన్నారు ఈరోజు ఈ కాంపిటీషన్లో బెస్ట్ ఫోటో %d% ఫోటో బుక్ కవర్ పేజీకి వాడినటువంటి ఫోటో ముంబైలో తీయడం జరిగింది ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఫోటో తీయడం చాలా గొప్ప అది మన తెలుగు రాష్ట్రాల వారు అయ్యుండి అది మన గర్వకారణం అని వారు కొని ఆడారు ఈ కాంపిటీషన్లో భాగంగా మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఎరబోయిన శంకర్ ట్రావెల్ విభాగంలో బెస్ట్ ఫోటో బహుమతి రావడం జరిగింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ పట్టాన్ హుస్సేన్ ఖాన్ ( మా గురువుగారు) అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నీలం రమేష్ డి, లక్ష్మణ్ న్యూ జ్యోతిగిరి వెంకన్న చారి కురవి మండల ఫోటోగ్రఫీ కుంట యాదగిరి నాగరాజ్ శేఖర్ గ్రామ పెద్దలు అభినందించారు



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో తాడిచెట్టు దేవిడ్ (54) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంతక్రియలకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ కి దేవిడ్ గారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధిరాములు చెవిటి శ్రీకాంత్ ఉప్పరి రఘుపతి సత్తయ్య యాదగిరి తాడిచెట్టు భాస్కర్ తాడిచెట్టు సుధాకర్ చెవిటి రామయ్య మల్ల నాగులు కొమ్ము ఐలయ్య జగతి ఓరుగంటి ఐలయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష పార్టీగా రూలింగ్ పార్టీకి పరిపాలనకు అవకాశం ఇవ్వాలి

పది ఏండ్లలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మీరు గాడిద పండ్లు తోమారా అని ఫైర్

మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఎఫ్.ఎల్.టీలో ఎవరి భూములు ఉన్న ఆధారాలు ఇస్తే హైడ్రా అధికారులు కులగోడతారని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు. ఎఫ్.ఎల్.టీలో ఎక్కువ కాంగ్రెస్ మంత్రుల ఫామ్ హౌస్‌లే ఉన్నాయన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహం రోడ్డు మీద పెట్టాలని చూశారు.. మేము గుండెల్లో పెట్టుకోవాలని చూస్తున్నామని అందుకే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని సీఎం రేవంత్ చూస్తున్నారని ఆమె అన్నారు. పది ఏండ్లలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మీరు గాడిద పండ్లు తోమారా అని ఫైర్ అయ్యారు. కేటీఆర్ చెప్పిందే కరెక్ట్ అనుకుటుండు.. రిప్లై ఇద్దామంటే కేటీఆర్ నా అకౌంట్ బ్లాక్ చేసిండు.. వాళ్ళ చిల్లర ముఠా బ్లాక్ చేస్తుంది.. వాళ్ళు సునకానందం పడుతున్నారని ఆమె అన్నారు. రూలింగ్ పార్టీకి పరిపాలించడానికి.. ప్రతిపక్ష పార్టీగా అవకాశం ఇవ్వాలన్నారు. పది ఏండ్లు అధికారంలో ఉండి జన్వాడ పామ్ హౌస్ ను లిజుకు తీసుకున్న అన్నప్పుడే మీ పరిస్థితి ఏంటి అనేది అర్థం అయ్యింది.. ఫిరంగి కాల్వలను పూడ్చి పామ్ హౌస్ కట్టిన మీకు.. ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి.. ప్రజలకు వాస్తవాలు చెప్పాలని చూస్తే.. రేవంత్ రెడ్డిని తీవ్ర వాదులు ఉండే జైల్లో పెట్టారని ఆమె అన్నారు. ఇల్లీగల్ నిర్మాణాలను కూలగొట్టాలని చెప్పిన కేటీఆర్.. స్టే కోసం కోర్టుకు పోయిండని ఎద్దేవా చేశారు. ఎఫ్.ఎల్.టి,బఫర్ లో ఉన్న ఎవరి భూములైన కూల గొట్టాల్సిందే.. మీకు ఇబ్బందులుంటే లిఖిత పూర్వకంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఇవ్వండని సూచించారు. హైడ్రా పారదర్శకంగా పని చేస్తుందన్నారు. హైడ్రాలో పేదలకు అన్యాయం జరిగితే.. వాళ్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేటీఆర్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయాడమే లక్ష్యంగా పెట్టుకుండని విమర్శించారు. పది ఏండ్లు పరిపాలించిన మీరు.. పది మాసాలు కానీ మా ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తున్నారు.. ప్రజలు మిమ్మల్ని చీదరించుకుంటున్నారని అన్నారు. రుణమాఫీకి రూ.31 వేల కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంది. ఇంకా రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదన్నారు.

# పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసంలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహిస్తుంటారు శ్రావణ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఒక్క పొద్దులు ఉంటూ పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తూ ఉంటారు గ్రామంలోని గొడ్డు గోదా బాగుండి, పాడి పంట మంచిగా పాండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లి బోనాలను నేర్పిస్తారు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా ఋణమాఫీ చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఆంక్షలు లేకుండా రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా పథకం ద్వారా 15వేల రూపాయలు రైతులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నె. సత్యనారాయణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో లక్ష్మీనగరం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి ఏపీజీవీబీ బ్యాంకు ముందు ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్ తో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రాస్తారోకో ను ఉద్దేశించి పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని బ్యాంకు లలో ఋణమాఫి కొరకు 5843 మంది రైతులు అర్హులుకాగా వారిలో కేవలం 3451 మంది మాత్రమే ఋణమాపి జరిగింది అని, ఇంకా ఋణమాపి కానీ రైతులు 2391మంది ఉన్నారని, అంటే ఇంకా 40 శాతం ఋణమాఫి కావలసి ఉన్నదని, ఒక మండలంలోనే ఇంతమందికి ఋణమాఫి కాలేదంటే ఇకరాష్ట్రవ్యాపితంగా ఎంతమందికి ఋణమాఫీ కాలేదో అర్థం అవుతుందని అన్నారు. ఋణమాఫి కానీ రైతులకు ఎప్పుడుఋణమాఫి చేస్తారో అనికూడా ప్రభుత్వం స్పష్టమైన మాటచెప్పటం లేదని, ఎన్నికలముందు వెంటనే వెళ్లి రెండులక్షల రుణం తెచ్చుకోండి, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 కల్లా ఋణమాఫి చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్ళీ ఆగస్టు 15కళ్ళ వందశాతం ఋణమాఫి చేస్తామని మరోసారి రైతులను మోసాననికి గురిచేసేవిధంగా మాయమాటలతో మొసంచేసారని ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం నాడు వైరాలో జరిగిన బహిరంగసభలో భాధ్యతకల పదవిలో ఉండి రైతులందరకు ఋణమాపిచేసామని అబద్ధపు మాటలతో రైతులను మోసానికి గురిచేసారని ఋణమాపి జరిగింది కదా అని బ్యాంక్ వద్దకు వెళ్లి అడుగగా సగమంది అన్నదాతలకు నిరాశే ఎదురైంది అని ఋణమాపి పేరుతో రైతుబంధును బంధుపెట్టారని మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు 15వేల రూపాయలు రైతుబంధు(రైతు భరోసా )ఇస్తామనిచెప్పి ప్రజాభిప్రాయ సేకరణపేరుతోటి రైతుబంధును బంధు పెట్టారని ఇటు రైతుబంధురాక రైతురుణమాపికాక రైతులు నానాఅవస్థలు పడుతుంటే ప్రభుత్వ పెద్దలు అయిన ముఖ్యమంత్రి మంత్రులు రైతులను అయోమయంకుగురి అయ్యేవిధంగా పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని ఋణమాపి కానివాళు మళ్ళీ అధికారులకు దరకాస్తూలు ఇవండి అని కాలయాపనచేసేమాటలు మాట్లాడుతున్నారు అని అసలు ఋణమాపిచేయాలంటే రైతుల యొక్క అర్హతలాన్ని బ్యాంక్ వారివద్ద ఉంటాయని ప్రభుత్వం కావాలనే ఈ దరకాస్తూ చేసుకోండి అనే మాట చెప్పుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇచినమాటప్రకారం అందరికి రెండులక్షల ఋణమాపి జరిగేవరకు ఋణమాపి కానీ రైతుల పక్షానవుండి %దీ=ా%పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లోమండల కార్యదర్శి కణితి రాముడు,అధికార ప్రతినిధి %వీణ% జాని పాషా. సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు,సీనియర్ నాయకుడు కొత్తూరి సీతారామారావు. నోముల రామిరెడ్డి,బొల్లి వెంకట్రావు, దన్ని అప్పారావు, పోడియం సుబ్బారావు, మడకం రామారావు,కుర్సం సోమయ్య, మోతుకూరి,శ్రీకాంత్,కటిబోయిన వెంకటేశ్వర్లు,సరియం సీతారాం, నుప సీతయ్య,జంజూరి జయసింహ, జెట్టి రామకృష్ణ,గోసంగి కిరణ్,జిలకర గంగరాజు, జంగిటి రాము,కల్లూరి కామేశ్వరరావు,బొల్లి శేఖర్,కుమ్మరికుంట సూర్య యాదవ్,శ్యామల పాపారావు, అజ్మీరా రమేష్,బాణోత్ నాగేశ్వరావు,కాటిబోయిన శ్రీను,బుద్దుల ప్రసాద్,రాయపూడి అనిల్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వికాస్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ వికాస్ ఒకే షనల్ జూనియర్ కళాశాలను డిఐఈఓ శ్రీధర్ ,సుమన్, ఆకస్మిక తనిఖీ చేశారుఈ సందర్భంగా కళాశాలలోని ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను, విద్యా బోధన స్థితి గతులను పరిశీలించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి అధ్యక్షతన ఆధ్యాపక బృందంతో మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్ పెంచుకోవాలని, విద్యార్థులు రోజు కళాశాలకు హాజరయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు ప్రస్తుత పరిస్థితిలో ఒకేషనల్ విద్యకు మంచి డిమాండ్ ఉందని, గ్రామీణ పేద విద్యార్థులకు తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో తొందరగా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు అదేవిధంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎంఎల్ టి, ఎమ్ పిహెచ్ డబ్ల్యు రెండు సంవత్సరాలు పూర్తి చేసిన తరువాత విద్యార్థులు అప్రెంటిస్ షిప్ చేసుకొని వివిధ ఆసుపత్రిలో ఉద్యోగమును పొందవచ్చని, లేదా ఉన్నత విద్య బిఎస్సి ఎంఎల్ టి, బిఎస్సి నర్సింగ్ మరియు పారామెడికల్ కోర్సులు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో శ్రీ వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె మధుకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ బాణాల నాగరాజు, మదూరి రవి, అధ్యాపక బృందం బానోతు రాము, వెంకన్న, నజీమ, అశోక్, హరిభూషన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# బి జె వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా

అమీరిశెట్టి రాజు ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /మంచిర్యాల్ టౌన్ :



భారతీయ జనతా యువమోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన అమిరిశెట్టి రాజు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోకాలంగా పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ, పార్టీ ఇచ్చిన భాధ్యతలను నెరవేరుస్తూ, పార్టీ నిర్మాణానికి కృషి చేసినందుకు నన్ను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ కి మరియు నా నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో రాష్ట్ర స్థాయి భాధ్యత అప్పగించినందుకు యువ మోర్చ అభివృద్ధికి మరియు యువత సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా పార్టీ గుర్తింపు ఇస్తుందని అనటానికి నిదర్శనమే నా నియామకామని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ లో పదవి ఇవ్వటంతో నామీద మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఎల్లప్పుడూ యువతకు అందుబాటులో ఉంటూ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పన లో రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు.



BHARATIYA JANATA PARTY - TELANGANA

PRESS RELEASE by

Sri Sevella Mahender, BJP Yuva Morcha State President (BJYM)

Appointment of Yuva Morcha (BJYM) State Spokespersons

Appointment of Yuva Morcha (BJYM) State Cell Coordinators

Appointment of Yuva Morcha (BJYM) State Executive Members

## ఆశ్రమ పాఠశాల అకాడమీ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించాలి



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేసిన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఉపాధ్యాయులు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ట్రక్టర్స్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించాలని జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేసిన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఉపాధ్యాయులు. వికారాబాద్ ఎమ్మెల్యే క్వాటర్ లో మర్యాద పూర్వకంగా కలిసినారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 8 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయులను ప్రభుత్వం సిఆర్టిలుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశామని తెలిపారు. అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో గత ప్రభుత్వం చూపిన వైఖరికి మా యొక్క జీవితాలు అంధకారంలో మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాల కుటుంబాలను గుర్తించి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మమ్మల్ని సిఆర్టిలుగా గుర్తించాలని అన్నారు.పలు విషయాలను స్పీకర్ కు తెలుపడంతో ఆయన సానుకూలంగా స్పందించి మీ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, నర్సిములు, గోపాల్ ఉన్నారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదిసాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి.– మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు.రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని,మరల రెట్కతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు.కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని,దీన్ని రైతులు గమనించాలని కోరారు.గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని,ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు,గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని,అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

## సూర్యాపేట జిల్లా లో గద్దర్ గానస్మరణం సభ

పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ఈనెల 28న ప్రజా యుద్ధనౌక గద్దర్ గానస్మరణం (ప్రథమ వర్ధంతి) సభ జయప్రదం చేయాలని ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా చలో సూర్యాపేట గద్దర్ గాన స్మరణ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడుతూ.. ఆగస్టు 28వ తేదీన జిల్లా కేంద్రంలో ఏపూరి ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం హాజరవుతున్నారని. ఈ సభకు విద్యార్థి సంఘాల నాయకులు, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సీపీఐ, సీపీఎం, బిఆర్ ఎస్,కాంగ్రెస్ అన్ని పార్టీల నాయకులు, ఉద్యమ సంఘాల నాయకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా కళాకారులు ప్రతి ఒక్కరు కూడా ఈ సభకు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెపిటీసీ చింతమల్ల రమేష్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, నవిలే ఉపేందర్,పొరెళ్ల విప్లవ్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 21



సింగల్ యూజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలురోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండాలిమంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇన్ ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇక్కడ పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. గుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడం చాలా సంతోషకరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సరోజనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 21



స్వర్గీయ మహావాది సరోజినీ దేవి ( సరోజనమ్మ ) అందరికీ చిరస్మరణీయురాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల స్వర్గస్తురాలైన సరోజనమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆమె కుమారులు మహావాది సుధీర్, సతీష్, విజయ్, కుమార్తె రమాదేవిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని శ్రీధర్ బాబు వ్యక్తం చేశారు. సరోజనమ్మ చాలా సౌమ్యురాలని, అందరినీ ప్రేమతో పలకరించే ఆమె లేని లోటు కుటుంబ సభ్యులు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన కుటుంబ సభ్యుల ఓదార్చారు. ఈ సందర్భంగా సరోజనమ్మ కుమారులు ప్రముఖ కామెంట్ లెటర్లు, స్పోర్ట్స్ అనలిస్ట్ సుధీర్ విజయ్ లతో ఆమె జ్ఞాపకాలను పంచుకున్నారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ శ్రీరంభట్ల సంతోషి, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరంభట్ల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మూల పురుషోత్తం రెడ్డి, పెంటర్ రాజు తదితరులు ఉన్నారు.స్వర్గీయ మహావాది సరోజినీ దేవి ( సరోజనమ్మ ) అందరికీ చిరస్మరణీయురాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల స్వర్గస్తురాలైన సరోజనమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆమె కుమారులు మహావాది సుధీర్, సతీష్, విజయ్, కుమార్తె రమాదేవిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని శ్రీధర్ బాబు వ్యక్తం చేశారు. సరోజనమ్మ చాలా సౌమ్యురాలని, అందరినీ ప్రేమతో పలకరించే ఆమె లేని లోటు కుటుంబ సభ్యులు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన కుటుంబ సభ్యుల ఓదార్చారు. ఈ సందర్భంగా సరోజనమ్మ కుమారులు ప్రముఖ కామెంట్ లెటర్లు, స్పోర్ట్స్ అనలిస్ట్ సుధీర్ విజయ్ లతో ఆమె జ్ఞాపకాలను పంచుకున్నారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ శ్రీరంభట్ల సంతోషి, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరంభట్ల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మూల పురుషోత్తం రెడ్డి, పెంటర్ రాజు తదితరులు ఉన్నారు.

## దేవుని కృప ఉంటే అన్నీ ఉన్నట్లే...

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీదేవి విఖ్నెన ఆంజనేయ నూతన ఉప ఆలయాల ద్వారపాలక రాజగోపుర శిఖర విమాన వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ దేవుని కృప ఉంటే అన్ని పనులు విజయవంతం అవుతాయని తెలిపారు స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తాను వేములవాడ దేవస్థానం కమిటీ చైర్మన్గా ఈ ఆలయ అభివృద్ధి కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకపోవడమే కాకుండా ఆలయాన్ని పట్టించుకున్న నాధుడే లేకుండా పోయారన్నారు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ప్రోత్బలంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఆలయ విషయాని తెలియజేయగా వెంటనే నిధులు మంజూరు చేయడమే జరిగింది అందులో భాగంగానే ఇప్పుడు ఈ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆలయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కావున భక్తుల సహకారం ఉంటే అన్ని జరుగుతాయని కావున భక్తులు దాతల సహకారంతో నేడు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆలయ ఈవో ఎం విక్రమ్ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనుప్ రావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ వెంకటేశ్వర దేవాలయ మాజీ అధ్యక్షులు పుప్పాల ప్రభాకర్ జక్కుల ప్రసాద్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం తిరుమల వసంత గంగాధర్ శీలం జయలక్ష్మి వేణుగోపాల్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి నాయకులు అన్నం అనిల్ శీలం వేణుగోపాల్ కొత్త సురేష్ ఇందూరి సత్యం మ్యాకల నర్సయ్య వోలేపు రాజేష్ గడేల విజయ్ గడేల అశోక్ దండిక కిషోర్ శ్రీకాంత్ తెడ్డు విజయ్ ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి శ్రీనివాసాచారి వేద బ్రాహ్మణ భాగవతములు చక్రపాణి మధుసూదనాచార్య చక్రపాణి నర్సింహా మూర్తి పలువురు అర్చకులు వివిధ హోదాల నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# సోమ వెంకటేశ్వర్లు కు అండగా నిలిచిన మీలా వంశీ



దాతల సహకారంతో సేకరించిన యాభై వేల రూపాయల ఆర్దిక సహాయం అందించిన ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి స్థానిక ఎంజి రోడ్ సంపత్ కుమార్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నిరుపేద ఆర్యవైశ్యులు సోమ వెంకటేశ్వర్లుకు ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విరాళాలు సేకరించి యాభైవేల రూపాయల ఆర్దిక సహాయం అందజేశారు. సమోసాలు, పండ్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్న సోమ వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడిన సంఘటనలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఆర్దిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు మీలా వంశీ ధన్యవాదములు తెలిపారు. ఎంజి రోడ్ లోని సంపత్ కుమార్ హాస్పిటల్ నందు సోమ వెంకటేశ్వర్లు అడ్మిట్ కాగా డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో మోకాలి కింద సర్జరీ చేశారు. ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న సోమ వెంకటేశ్వర్లు కు ఆర్దిక సహాయం చేయవలసిందిగా ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశిని కోరగా, ఆర్యవైశ్యుల నుండి 50,000/- విరాళాలు సేకరించి బుధవారం నాడు సాయంత్రం సంపత్ కుమార్ హాస్పిటల్ కు వెళ్లి సోమ వెంకటేశ్వర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సోమ వెంకటేశ్వర్లు కు ఆపరేషన్ జరిగిన విషయం చెప్పగానే స్పందించి ఆర్దిక సహాయం అందించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ధన్యవాదములు తెలిపారు. వారి కుటుంబానికి దాతల సహకారంతో బియ్యం కూడ అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, బెజగం ఫణికుమార్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బి జె వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అమీరిశెట్టి రాజు

తేదీ:22ఆగస్ట్ ,ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల. జిల్లా



భారతీయ జనతా యువమోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన అమిరిశెట్టి రాజు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ , పార్టీ ఇచ్చిన భాధ్యతలను నెరవేరుస్తూ,పార్టీ నిర్మాణానికి కృషి చేసినందుకు నన్ను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ కి మరియు నా నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.నా మీద నమ్మకంతో రాష్ట్ర స్థాయి భాధ్యత అప్పగించినందుకు యువ మోర్చ అభివృద్ధికి మరియు యువత సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా పార్టీ గుర్తింపు ఇస్తుందని అనటానికి నిదర్శనమే నా నియామకామని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ లో పదవి ఇవ్వటంతో నామీద మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఎల్లప్పుడూ యువతకు అందుబాటులో ఉంటూ రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధి కల్పన లో రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు.

# పి ఎస్ వి జి ఫౌండేషన్ ద్వారా పై చదువులకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు మంగళవారం నాడు పి ఎస్ వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మురళి ,మా పూర్వ విద్యార్థిని అయినటువంటి అలేసియాకు అక్షరాల లక్ష రూపాయలు విద్యార్థిని పై చదువులకు నిమిత్తం విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ భవాని తో పాటు ఉపాధ్యాయినుల బృందం పాల్గొన్నారు




# ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి.

/తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు వెంటనే నూతన పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం చౌటుప్పల పట్టణంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యాలయంలో మండలం కమిటీ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత 60,70 సంవత్సరాలుగా మండల పరిధిలోని తూప్రాన్ పేట, మల్కాపురం, ధర్మోజిగూడెం, పీపుల్ పాడ్, చిన్నకొండూర్, సింగరాయ చెరువు, మందల్లగూడెం, ఎస్. లింగోటం గ్రామాలలో వివిధ సామాజిక తరగతులకు చెందిన వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలియజేశారు. ఆ కాలంలో భూమిలేని పేదలందరికి ఆ నాటి ప్రభుత్వం భూములను పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడంతో ఆ భూములను పైసా పైసా కూడేసుకుని రెక్కలు ముక్కలు చేసుకొని సాగులోకి తెచ్చి ఆ భూమి మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో వారందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా ఆపడంతో వారు ప్రభుత్వం నుండి అందించిన రైతు రైతు బంధు, ప్రమాదం జరిగినప్పుడు బీమా, బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మన్న పేదలు సాగులో ఉండి సేద్యం చేసుకుంటున్నా ప్రతి భూమికి పట్టాలు ఇవ్వాలని కోరినారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు సేద్యం చేసుకుంటున్నా పేదలను సమీకరించి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య , మండల సహాయ కార్యదర్శి మానే సాలయ్య , ఉపాధ్యక్షులు పోట్ట వెంకటయ్య, కమిటీ సభ్యులు నత్తి నరేష్ ,యాట ముత్యాలు , సంఘం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
బొజ్జ బాలయ్య
మండల కార్యదర్శి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం
చౌటుప్పల్ మండలం

# చౌటుప్పల్ లో టాక్ టైం కేఫ్ మొదటి బ్రాంచ్ ప్రారంభం

/ప్రారంభించిన డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య , మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని హ్యాండ్లూమ్ మార్కెట్ రోడ్ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ దగ్గర టాక్ టైం కేఫ్ నూతన బ్రాంచ్ ని ప్రముఖ కవి, రచయిత, డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చే ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ టాక్ టైం కేఫ్ సంస్థ ఫౌండర్ ఆవనగంటి సతీష్ (ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు) ఏర్పాటు చేసిన నూతన సంస్థ మొదటి ఫ్రాంచైజ్ ని మహిళలకు ఇవ్వడం శుభసూచకం అన్నారు. చౌటుప్పల్ బ్రాంచ్ ఓనర్స్ ఆవనగంటి గౌరి సతీష్ మరియు కోళ్ల శైలజ సైదులు ఏర్పటు చేసిన బ్రాంచ్ అంచెలంచెలుగా ఎదగాలని అలాగే మహిళలు ఇలాంటి బిజినెస్ లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. కూరెళ్ళ విఠలాచార్యులు గారు టీ గొప్పతనం గురించి మంచి సందేశం ఇచ్చి టాక్ టైం కేఫ్ ఒక్క బ్రాంచ్ తో ఆగకుండా అంచెలంచెలుగా ఎదగాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, కమిశెట్టి భాస్కర్, సత్యం, గోశిక కరుణాకర్, శేఖర్, నాగరాజు, రాపోల్ లింగస్వామి, కోట సుధాకర్, బుగ్గ రాములు, సాయికుమార్, కోళ్ళ సైదులు, శేఖర్ రెడ్డి, నరేష్, తుడి మురళీధర్, ఆవనగంటి స్వామి, నాగేష్, మల్లేష్, మహేష్, ఆగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు...

# కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



దివిస్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం రోజున చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బాధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హనుమంతు జెండగే కు వినతిపత్రం సమర్పించి దివిస్ కంపెనీ వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. వ్యర్థ రసాయనాలతో వస్తున్న బోర్ నీళ్లను వాటర్ బాటిల్స్ తో కలెక్టర్ కు చూపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు రావాలని కలెక్టర్ ను కోరగా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ప్రతి ఏటా లక్షల రూపాయలు విలువ చేసే పంటల ను, పశుసంపదను నష్టపోతున్నారని అన్నారు. దివిస్ కంపెనీ ఆవరణలోనే బోర్ వెల్స్ ద్వారా సుమారు150 బోర్లను వందలాది ఫీట్ల లోతు వేయించి వాటిల్లో కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలను పంపడంతో కంపెనీ చుట్టూతా ఉన్న భూముల్లోని భూగర్భ జలాలు మొత్తం కలుషితమై పంట నష్టం, ప్రాణ నష్టానికి కారణం అవుతున్నారని అన్నారు. వేసిన పంటలు వ్యర్థ రసాయనాల వల్ల మాడి మసైపోతున్నాయని అన్నారు. పశువులు ఈ నీళ్లను తాగడం వల్ల చనిపోతున్నాయని అన్నారు. పశువులకు నీళ్లు తాపడానికి రైతులు ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి తాపుతున్నారన్నారు. ఈ కంపెనీ వెదజల్లే విషవాయువులను, వ్యర్థ రసాయనాలను ఆపడానికి సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు, పశు పోషణ కరువై రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బాధిత రైతులకు ఒక ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన సిపిఎం ఉధృతమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బాధిత రైతులు సామ జనార్ధన్ రెడ్డి, గుండెబోయిన బాలకృష్ణ, అనంతుల రాములు, శ్రీరాముల బక్కయ్య, జిల్లల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై నిబంధనలు ఎత్తివేయాలి: రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

రైతులందరి పంట రుణాలు మాఫీ చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు ఆగస్టు 21: ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతుల రుణాల పై నిబంధనలు ఎత్తివేసి రైతులందరూ రుణాలు మాఫీ చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా గార్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు రైతులందరి రుణాలు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ని రుణమాఫీ అమలు కాడికి వచ్చేసరికి అనేక నిబంధనలు పెట్టి 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని రేషన్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకము ఇలా అనేక ఆంక్షలు పెట్టి రైతులందరికీ రుణమాఫీ కాకుండా కుట్ర చేస్తుందని అన్నారు ములుగు జిల్లా లో చాలావరకు ఏజెన్సీ ప్రాంతం కలిగి ఉన్న జిల్లా ఈ జిల్లాలో రైతులకు అనేక మందికి పట్టాదారు పాసుపుస్తకాలు లేక అనేక ఇబ్బందులు పడుతు న్నారనీ, ఇలాంటి తరుణంలో వీరికి రైతు రుణమాఫీ కూడా వర్తింప చేయకుండా ప్రభుత్వం పెట్టే నిబంధనలు వీరికి నష్ట దాయకంగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వము రైతుల రుణమాఫీ పై పెట్టిన నిబంధనలను ఎత్తివేసి, పంట రుణం తీసుకున్న రైతులందరికీ ఇచ్చిన మాట ప్రకారము రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం లేనియెడల రైతాంగాన్ని సమీకరించి రాబోయే రోజులలో పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ సాధించు కునే అంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ, సభ్యులు పడుకపురం సారయ్య , ఎండి యాకూబ్, గుండు రామస్వామి, కోర్ర రాజు, రత్నం ప్రవీణ్, తోకల రవి, కోదాటి స్వామి రావు, ఉప్పుల రఘుపతి రెడ్డి, కట్ల దేవేందర్, వాంకుడోత్ శంకర్, కరెంట్ సదయ్య, సీతారాం నాయక్, కురుమల సారమ్మ, ఇరుప సమ్మక్క, పొడెం అన్నయ్య, యాలం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో



అబుదాభి లో జరిగే గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయాలి
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ మీడియా చైర్మన్ కౌశిక్ పాటిల్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో దుబాయ్ లోనీ అబుదాభి లో జరుగు గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొని విజయవంతం చేయాలని ప్రపంచఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ మీడియా చైర్మన్ కౌటిక్ విఠల్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 న దుబాయ్ దేశం లోని అబుదాబిలో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరినీ ఐక్య చేయుటకు ఈ సమ్మిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వామ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ నలుమూల నుండి వస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్ లో భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు సుమారు 50 దేశాల నుండి వ్యాపార ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్, వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుమారు 3 వేల మంది వామ్ సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. వామ్ ఈసీ సభ్యులు ఈగ దయాకర్ గుప్త మాట్లాడుతూ ఆసక్తిగల వామ్ సభ్యులు గ్లోబల్ సమీట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మిర్యాల శివకుమార్, ప్రధానకార్యదర్శి బొల్లం సురేష్, కోశాధికారి గుడిపాటి రమేశ్ వామ్ నాయకులు శ్రీకాకోలపు చలపతి రావు, గోపారపు రాజు, బోనగిరి విజయకుమార్, బికుమళ్ల ఉపేందర్, గుండా లక్ష్మయ్య, కారంశెట్టి సత్యనారాయణ, గుముడవెల్లి శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం, తప్సి అనిల్ తదితరులు పాల్గొన్నారు. వివరములకు చరవాణి నెంబర్
9440364579, 9848030029 సంప్రదించాలని తెలిపారు.

# వక్ఫ్ ఆస్తులను కాపాడండి

పీర్ల పండుగను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలి
మజ్జిద్ లకు నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి
వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ను కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ వక్ఫ్ బోర్డు డైరక్టర్ షేక్ సైధా ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ మైనార్టీ ప్రెసిడెంట్ మాజీ వక్ఫ్ బోర్డు డైరక్టర్ షేక్ సైధా బుధవారం నూతనంగా నియమితులైన తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ను ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ హాజ్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటి నుంచి అనేకచోట్ల వక్ఫ్ ఆస్తులు లోకల్ నాయకులు వారి అధికార బలం ఉపయోగించి కబ్జాలకు పాల్పడ్డారని అధికారులు కూడా వాళ్లకి లాలూచీ పడుతూ రక్షించాల్సిన వారే భక్షించే విధంగా అండగా నిలబడడంతో కబ్జాలలో పాతుకుపోయారని, రాష్ట్రవ్యాప్తంగా మజ్జిద్ కమిటీలను ఏర్పాటు చేసి స్థానిక మజ్జిద్ ల అభివృద్ధికి సహకరించాలని కోరారు వక్ఫ్ ఆస్తులను పరిరక్షించుటకై స్థానిక గ్రామస్థాయి అధికారుల చేత నివేదికలను తెప్పించుకొని వాటిని యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసుకోవాలని తన లేఖలో పేర్కొన్నారు పీర్ల చావిళ్ళ వద్దఅనేక చోట్ల ముజావర్ లను (ముత్తవల్లీలు) నియమించుటకపోవడం పీర్ల పండుగ గ్రామస్థాయిలో కనుమరుగైపోతుందనికావున ముత్తవల్లిలను నియమించాలని హైదరాబాద్ పరిసర ప్రాంతాల వారికి మొహరం పీర్ల పండకు ఎలాగైతే నిధులు మంజూరు చేస్తారో అదేవిధంగా యావత్ తెలంగాణ వ్యాప్తంగా నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల పోరాటం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



మాలల జాతీయ ఐక్యా వేదిక జాతీయ జె ఏ సి ఇచ్చిన పిలుపు మేరకు కోరుట్ల మండల మరియు పట్టణ మాల సంఘల ఆద్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో ఆగస్టు 01 రోజున సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను రాష్ట్ర లు వర్గీకరణ చేసుకొనే వెసులుబాటును కల్పిస్తూ ఇచ్చిన తీర్పుకు నిరసిస్తూ కోర్టు నిర్ణయాలలో రాజకీయ జోక్యం ను వ్యతిరేకిస్తూ భారత్ బంద్ నిర్వహించారు.ఎస్సి జనాభా ప్రాతిపదికన జనగణన చేసి ఎస్సీ రిజర్వేషన్లుపెంచాలని సుప్రీంకోర్టు ను కోరాడం జరిగిందని,భారత్ బంద్ కు వ్యాపార వాణిజ్య రంగలు విద్య సంస్థలు, అన్ని సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను పునరాలోచించాలని ఎస్సి ఉప కులాలు అన్నిటికీ న్యాయం చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేసి పార్ల మెంట్ లో తీర్మానం చేసి రాష్ట్రపతి ఆమోదం ద్వారా ఎస్సి వర్గీకరణ చేయవలసిందిగా కోరారు.అన్నదమ్ముల కలిసి ఉన్నా మాల, మాదిగ ఉపకులలకు తగిన న్యాయం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రావాలని లేకుంటే ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగల మండల అధ్యక్షులు భూపెల్లి నాగేష్, సీనియర్ నాయకులు పొట్ట సురేందర్,ఉయ్యాల శోభన్, మాల సంఘం అధ్యక్షులు కంబ ఆనంద్, దామ సురేష్, పొట్ట దేవదాసు, నిమ్మ రాజం భూపెల్లి వినయ్ ,రమేష్,రాజమల్లు, పెద్ద లక్ష్మణ్, మనోజ్, సతీష్,భూమయ్య,నారాయణ, గంధం వరుణ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం .



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కు తీసుకోవాలని, దీనివల్ల ఎస్సీల్లో విభజన ఏర్పడే అవకాశం ఉందని జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సీలకు ప్రస్తుతం కల్పిస్తున్న రిజర్వేషన్ కోటాలో మార్పులు చేస్తూ వర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతినిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాజాగా ప్రకటించిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా బుధవారం భారత్ బంద్ కు మాల సామాజిక వర్గం నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటమల్ల రమణమూర్తి,రాష్ట్ర నాయకులు కొంగూరు రమణారావు,దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు,కోడి రెక్కల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా విజయవంతం చేశారు.బంద్ నేపథ్యంలో మండల కేంద్రంలోని కాక, మండలంలోని అన్ని గ్రామాలలో భారత్ బంద్ కు ప్రజలు సహకరించారు.ఉదయం నుండే మాల మహానాడు కు చెందిన వందలాదిమంది కార్యకర్తలు,నాయకులు ద్విచక్ర వాహనాలు,ఆటోలతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తూ వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు, విడిపోతే పడిపోతాం,కలిసి ఉంటే పడగొడతాం అనే నినాదాలు చేస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.భారత్ బంద్ నేపథ్యంలో వ్యాపార, వర్తక,వాణిజ్య సంస్థలు, విద్యారంగ సంస్థలు,బ్యాంకులు, ప్రైవేట్ రంగ సంస్థలు మూతపడ్డాయి.ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక,కర్షక, శ్రామిక, మహిళా, యువత, విద్యార్థులు, తదితర వర్గాలకు చెందిన ప్రజలు సహకరించడంతో భారత్ బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.

## దళిత మహిళను హతమార్చిన మావోయిస్టులు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మావోయిస్టు పార్టీని వీడి బయటకు రావాలనుకున్న ఒక దళిత మహిళను అతికిరాతకంగా చంపి,చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివార్లలో మృతదేహాన్ని పడేసిన మావోయిస్టులు.చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చెన్నాపురం గ్రామ శివారులో స్థానికుల సమాచారం మేరకు ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించడం జరిగింది.బంటి రాధా.నీల్సు అను 25 సంవత్సరాల మహిళను మావోయిస్టులు అతికిరాతకంగా చంపి అక్కడపడివేశారు.మృతురాలి గురించి వివరాలు సేకరించగా హైదరాబాద్ వాస్తవ్యురాలైన రాధ ఇంటర్మీడియట్ డి.ఎం.ఎల్.టి చదివి 2018లో మావోయిస్టు పార్టీలో చేరింది.ఈమె ఏఓబి లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీలో ఏరియా కమిటీ మెంబర్ గా పని చేస్తున్నదని తేలింది.మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వేడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న బంటి రాధా.నీల్సు ను పోలీసులకు సమాచారం అందిస్తున్నదనే నెపంతో అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య.సమన్యాయం,సామాజిక న్యాయం అంటూ మాటలు చెప్పే మావోయిస్టు పార్టీ నాయకులు లొంగిపోవాలనుకునే ఇతర సభ్యులను ఎందుకు వదిలేస్తున్నారు.దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాజానికి సమాధానం చెప్పాలి.ఇట్టి విషయంలో చర్ల పోలీస్ స్టేషన్లో81/2024 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 21/08



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్య నాయక్ తండాలో ప్రజలను పోచమ్మ తల్లి చల్లగా దీవించాలని సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు గ్రామంలో బుధవారంరోజు అత్యంత ఘనంగా పోచమ్మ బోనాలను సమర్పించారు. సూర్య నాయక్ తండా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయాన్ని చేరుకొని బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.మేకలు, గొర్రెలు, కోళ్లతో బలిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు అజ్మీర లక్ష్మణ్, మాలోత్ వసురం, రామన్, భాష, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్, రఘు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ మాజీ ఎంపీటీసీ రెడ్డి నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలి



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేసిన అల్లూరి మహేందర్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని బుధవారం రోజున కోరుట్ల పట్టణానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కు కలసి కెనరా బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంక్ లో రుణము తీసుకున్న రైతులకు సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాలేదని ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ దృష్టికి తీసుకుపోయి రుణ మాపి జరిగేవిదంగా చూడాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తో కలసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి సమర్పించారు.అనంతరం విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మాట్లాడుతు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రైతులందరికీ రుణమాఫీ అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, దిలీప్ గౌడ్, అల్లూరి సుకుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, నేరెళ్ల శ్రీధర్, రాజరాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ

•ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం



ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి.నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం పనికిరాదన్నారు ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపెల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

ప్రజా గొంతుక న్యూస్
మహమ్మదాబాద్ ఆగస్టు 21
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో

విద్యుత్ షాక్ తగిలి పాడి ఆవుమృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళితే మహమ్మదాబాద్ మండలం చౌదర్ పల్లి గ్రామ పంచాయతీ లోని గుంగ్యానాయక్ తండా కి చెందిన బీమ్లా తన వ్యవసాయ పొలం దగ్గర బుధవారం నాడు ఉదయం తన పాడి ఆవుకు పాలు తీసిన తర్వాత మేతకు వదలగా మేత మేస్తూ పక్కనే ఉన్న పొలంలోని బోరు మోటర్ స్టార్టర్ దగ్గర వైరుకు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే కిందపడి చనిపోయిందని బాధిత రైతుతెలిపాడు. తన ఆవు పాలను అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్నానని బాధిత రైతు తెలిపాడు. పాడిఆవు మృతి చెందడంతో రైతు దిక్కు తోచని స్థితిలో పడ్డాడు సుమారు 85 వేల విలువచేసే పాడి ఆవు చనిపోవడంతో ప్రభుత్వపరంగాతమను ఆదుకోవాలని రైతు గ్రామస్తులు కోరారు.



# రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

/ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలతో మన నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సూచనలతో గురువారం 22-8-2024 ఉదయం 10:00గంటలకు చౌటుప్పల ఆర్ డి ఒ కార్యాలయం ముందు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని జరుపుటకు చౌటుప్పల్ మండలంలోని వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు సీనియర్ నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి రంజాన్ గౌడ్ కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా భారత్ బంద్ విజయవంతం.

బంద్ కు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు





మంచిర్యాల :- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. విద్య సంస్థలతో పాటు వర్తక వాణిజ్య సంస్థలు బందుకు సహకరించాయి. ఆగస్టు 1న ఎస్సీ ఎస్టీల ఉపకులాల వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ పోరాట సమితి కలిసి దేశవ్యాప్తంగా భారత్ బంద్ పిలుపులో భాగంగా మంచిర్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేసి బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్ డిపో గేట్ ముందు ధర్నా చేసి భారత్ బంద్ కు మద్దతు తెలిపి విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 1న భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు 1న రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో ఐదుగురుతో కూడిన ధర్మాసనం ఎస్సీ ఎస్టీల ఉపకులాల వర్గీకరణ సాధ్యం కాదని ఇది రాజ్యాంగ విరుద్ధమని తీర్పించిందని గుర్తు చేశారు. ఇది ముమ్మాటికి సుప్రీంకోర్టు తీర్పుగా మేము భావిస్తాలేమని ఇది కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్ర పూరిత తీర్పు గా భావిస్తున్నామని అన్నారు. లి సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా భారత్ బంద్ ను స్వచ్ఛందంగా ఆర్టీసీ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార సముదాయాల ను బందు కు మద్దతు తెలియజేశాయని రానున్న రోజుల్లో దళితుల ఐక్యత కోసం ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఎస్సి వర్గీకరణ సమస్యలు నామరూపాలు లేకుండా చేస్తామని అన్నదమ్ముల్లా కలిసినటువంటి దళితులను వర్గీకరణ పేరుతో విడదీసే రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు మా న్యాయమైన రాజ్యాంగ పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు. బంద్ కు సహకరించిన ప్రతిఒక్కరికి వర్తక వ్యాపార వాణిజ్య విద్య సంస్థల యజమానులకు యూనియన్ నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు జూపాక సుధీర్, పొట్ట మధుకర్ ,పాల్తేపు శంకరయ్య,నక్క శ్రీనివాస్,సోగాల కిష్టయ్య, మండల రవికుమార్, దేవరపల్లి మధుబాబు, గజెల్లి రాయమల్లు, సొల్లు శ్రీనివాస్, నాగమల్ల ప్రకాష్,ప్రవీణ్, అసాది పురుషోత్తం పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అడంగల్ పహాని ద్వారా తీసుకున్న రుణాలకు రుణమాఫీ అమలు చేయాలి




కొడాలి లోకేష్ బాబు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి.
ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొడాలి లోకేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన విధంగా అందరికీ షరతులు లేని రుణమాఫీ చేయాలని కోరారు. అట్లాగే ఏజెన్సీ ప్రాంతాలలో చాలామందికి పట్టా పాస్ బుక్స్ లేనందున మరియు అసైన్మెంట్ ల్యాండ్స్ లో పొజిషన్లో ఉన్నందున అడంగల్/ పహాని మీద రుణాలు తీసుకునేవారు, వారికి కూడా రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. అలాగే రెండు లక్షల పైన ఉన్న డబ్బులు ఇప్పుడు కట్టమని కోరకుండా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. లేదంటే రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోగిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు ఎలమంచి శీను బాబు, బొల్లి సాయిబాబు, సమ్మక్క, కాక కామయ్య, కాక కృష్ణ, యాస శ్రీనివాసరెడ్డి, తెల్లం ధర్మయ్య, ఆతుకూరు రమణయ్య, బుసుపుడి వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కాలనీలో పట్ట పగలే దొంగల బీభత్సం

10 తులాల బంగారం, 20 తులాల వెండి అపహరణ
ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /నస్పూర్ :



మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లో శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 కృష్ణ కాలనీ లో నవీన్ అనే సింగరేణి కార్మికుని క్వార్టర్ నెంబర్. ఎస్ బి 77 లో పట్ట పగలే దొంగలు బీభత్సం సృష్టించారు. ఆర్కే సిక్స్ గనిలో నవీన్ జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా అతను ఉదయం షిఫ్ట్ విధులకు హాజరు కాగా మధ్యాహ్నం అతని భార్య రమాదేవి తన కూతురి కి లంచ్ బాక్స్ ఇవ్వడానికి పాఠశాలకు వెళ్ళగా మధ్యాహ్నం దొంగలు ఇంటి వెనక నుండి తలుపులు పగలగొట్టి 20 తులాల వెండి, 10 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వ్యతిరేకంగా వ్యవహరిస్తే పార్టీ నుండి వెళ్లిపోవచ్చు

కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ కు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని వ్యతిరేకిస్తూ కొండాపూర్ (యప) రైస్ మిల్లు లో కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ రాజీనామా నిర్ణయాన్ని వెనక్కు తీసుకొన్న మండల సీనియర్ నాయకులు ఏనుగు జనార్ధన్ రెడ్డి కాస్త ఆరోగ్యం సహకరించక పోవడం తో రెండు రోజుల ముందు రాజీనామా చేసాను అని కానీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్వగృహం ధర్మరావ్ పెట్ కి వచ్చి మీ అవసరం కాంగ్రెస్ పార్టీ కి ఉంది మీరు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో కొనసాగాలని కోరడం తో తిరిగి పార్టీ లో కొనసాగుతున్న అని పత్రిక ముకంగా తెలిపినారుమాజీ జడ్పీటీసీ రౌతు సతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని ఎవరు గ్రూపు రాజకియాలు చేయొద్దు అని పార్టీ లో ప్రోటోకాల్ పాటించాలి పేర్కొన్నారుమండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల పార్టీ అని ఎవరు గ్రూప్ రాజకీయాలు చేయవద్దు అనిప్రోటోకాల్ పాటించాలి అని ఫ్లెక్సీ లాల్లో.వాట్సాప్ స్టేటస్ లల్లో ఎవరు కూడా కాంగ్రెస్ పార్ట్ పై దృష్ ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని. ఎమ్మెల్యే నీ కించపరిస్తే పార్టీ క్రమ శిక్షణ చర్యలు తప్పవని.ఎవ్వరు కాదని.పార్టీ పై ఇష్టం లేకపోతే పార్టీ విడిచి వెళ్ళాలి అని మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ పేర్కొన్నారు.బెల్లంపల్లి నియోజక వర్గానికి ఎమ్మెల్యే నే బాస్ అని .. వేరే నాయకుల పై ఇష్టం ఉంటే మనసులో ఉంచుకోవాలి కానీ బహిరంగంగా వ్యక్త పరచడం పార్టీ క్రమ శిక్షణ చర్య కిందికి వస్తుందని. గ్రూప్ రాజకీయాలు చేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని. పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులు.. కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళను దూషించిన కేసులో వ్యక్తి కి శిక్ష 7000 జరిమానా

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 21/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మందరిపేట గ్రామానికి చెందిన పల్లెకు వీరమ్మ ను అదే గ్రామానికి చెందిన పల్లెపు దుర్గయ్య 2020 సంవత్సరంలో ఇంట్లోకి చొరబడి చంపుతా అని బెదిరించిన కేసులో దుర్గయ్య పై అప్పటి ఎస్సై ప్రవీణ్ కుమార్ విచారణ జరిపి చార్జీ ఫైల్ చేసి పరకాల కోర్టుకు పంపారు మెజిస్ట్రేట్ లింగం శాలిని విచారణ అనంతరం సదరు వల్లెపు దుర్గయ్య వై నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 7వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది సాక్షులను విచారించిన ఏపీపి కర్రు రుధిర కోర్టు విధులను సక్రమంగా విధులు నిర్వర్తించిన ను ,పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ శాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రంజిత్ రావు కుమార్ , శాయంపేట సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రమోద్ ,డ్యూటీ ఆఫీసర్ రితీష్ ను ,కోర్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ లను అభినందించారు

## న్యాయవాదుల సంఘం అధ్యక్షుడుగా ఆర్యవైశ్య సోదరుడుఎన్నికకావడంమాకుగర్వకారణం...

గ్రామీణాభివృద్ధిసంస్థచైర్మన్,జయరామయ్యశెట్టి

జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,కోర్టున్యాయవాదులసంఘం(బార్ అసోసియేషన్),అధ్యక్షుడుగాసీనియర్,న్యాయవాది సురేష్ కుమారును అలంపూర్,కోర్టున్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని తెలిసి తెలంగాణ ఆర్యవైశ్య గ్రామీణ భివృద్ధి సంస్థ రాష్ట్రచైర్మన్,జయరామయ్య శెట్టి బుధవారం అలంపూర్లోని కోర్ట్ లో న్యాయవాదులకార్యాలయంలో సురేష్ కుమార్ ను ఘనంగాసన్మానించారు. ఈ,సందర్భంగాజయరామయ్య మాట్లాడుతూ, దేశానికీస్వతంత్రంసాధించడంలో,బాషాప్రాతిపదికనతెలుగురాష్ట్రసాదనలోనూ, తెలంగాణ రాష్ట్ర సాదన లోనూ ఆర్యవైశ్య సోదర సోదరీమణుల పాత్ర చాల ఉందని జయ రామయ్య శెట్టి అన్నారు. అలంపూర్,న్యాయవాదుల సమస్యలను పరిస్కరించడంలోనూ మా మిత్రుడు సురేష్ కుమారుముందుటుంటారని,ఆశిశుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ,కార్యక్రమంలోవీరభద్ర,విద్యాసంస్థలచైర్మన్ చరణ్ తేజ,న్యాయవాద మిత్రులుయాకోబు,న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు,కోశాధికారి గవ్వల శ్రీనివాసులు, సభ్యులు నాగరాజు యాదవ్, తిమ్మారెడ్డి తదితరులుపాల్గొన్నారు




# మద్యానికి బానిసై సూసైడ్ చేసుకున్న హరికృష్ణ



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన తెలక పల్లి హరికృష్ణ వయసు 26 తండ్రి రాములు అనే వ్యక్తి లారీ నడుపుతూ జీవనం కొనసాగించేవాడని గత కొద్ది రోజుల నుండి హరికృష్ణ మద్యానికి బానిసై తన తల్లిని డబ్బుల కోసం వేధించేవాడని మద్యానికి బానిసై మద్యం తాగడానికి డబ్బులు లేక పోవడంతో మనస్థాపానికి గురై ఈనెల 20 న సాయంత్రం 4 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో బాత్రూంలో ఉన్నటువంటి ఆసిడ్ ను తాగడం జరిగింది.వెంటనే అతన్ని దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా అక్కడ మెరుగైన చికిత్స అందకపోవడంతో హైదరాబాద్ తీసుకువెళ్లారు.అనంతరం అక్కడ నుంచి హైదరాబాదులో వెల్నెస్ హాస్పిటల్ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున 3.10 నిమిషాల సమయంలో చనిపోవడం జరిగింది. పులి తిరుపతయ్య పిటిషన్ మేరకు ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజు తెలిపారు.

## నేలకొండపల్లి మండల కేంద్రంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండల కేంద్రంలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని, నేషనల్ హైవే నుంచి నేలకొండపల్లి కి ఎగ్జిట్ ఇవ్వాలని, గురుకుల మైనారిటీ స్కూల్ని నేలకొండపల్లి మండల కేంద్రంకి తరలించాలని, బస్టాండ్ ను పునర్ ప్రారంభించే ప్రజలకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తదితర డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందించడం జరిగింది

ప్రజా గొంతుక



# సారూ.. సీఎం అపాయింట్ మెంట్ ఇప్పించండి



గత 8 సం"రాల నుంచి అనుభవిస్తున్న మా బాధలను ఒక్కసారి చెప్పుకుంటాంరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించాలిపరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఉపాధ్యాయులుజిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల గురించి వివరించినారు.మాపైన దయదలిచి మాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్ ఇప్పించగలరని కోరినారు.మా సమస్యలను చెప్పుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న 339 ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేలా 68 జిఓ అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని వివరించారు.ఈ సందర్బంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 8 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేలా నేను కూడా సీఎం రేవంత్ రెడ్డికి తెలుపుతానని అన్నారు.అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో గత ప్రభుత్వం చూపిన వైఖరికి మీ యొక్క జీవితాలు అంధకారంలో మారిపోయాయని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గుర్తించేలా ముఖ్య మంత్రితో మాట్లాడి వారి యొక్క అపాయింట్ మెంట్ ఇప్పించేలా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు.ఇంకా పలు విషయాలను తెలుపడంతో సానుకూలంగా స్పందించి మన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, నర్సిములు,కృష్ణయ్య,గోపాల్ ఉన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలో పళ్ళ ప్రభాకర్ రెడ్డి సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎల్లమ్మ పండుగ నిర్వహించిన సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆ తల్లి దివ్వెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,శ్రీను నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ జిల్లాకమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ సలహాదారులు గుండాల నరసయ్య

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**



ములుగు ఆగస్టు 21: హరిత కాకతీయ లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ సలహాదారులు గుండాల నరసయ్య , గౌరవ అతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు సినపల్లి కొమురయ్య , జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ గారు విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి హాజరై షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ గూర్చి వివరించినారు.. ఈ సమావేశంలో స్వాగతం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర చంద్రమౌళి స్వాగతం పలకగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో గుండాల నరసయ్య చిన్న పెల్లి కొమురయ్య పసునూరి మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన పంచరాయి భూములు అసైన్మెంట్ భూములు ఇనాం భూములు తెలంగాణ ప్రభుత్వము సర్వే చేసి కబ్జాల ఉన్నవారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని తీర్మానించినారు .హెల్త్ డిపార్ట్మెంట్లో ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులను ఆన్లైన్లో కాకుండా ఎంప్లాయ్మెంట్ ద్వారా సీనియార్టీ ద్వారా భర్తీ చేయాలని తీర్మానించినారు . ఏజెన్సీ ప్రాంతంలోని షెడ్యూల్డ్ కులాల వారికి పోలుబోవుల శాశ్వత పట్టాల ఇచ్చి హక్కులు కల్పించాలి షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్షిప్లు ప్రైవేట కళాశాల పాఠశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని తీర్మానించినారు.బాలసముద్రంలోని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డబుల్ బెడ్ రూములను అర్హులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానించినారు. అలాగే ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు డబ్బులు ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇచ్చే డబ్బులు షెడ్యూల్ కులాల వారందరికీ ఐదు లక్షలు ఇచ్చి గృహం నిర్మించుకునేందుకు సహకరించాలని తీర్మానించినారు. నేత గీత కార్మికులకు ఇచ్చినట్టుగా 50 సంవత్సరాలకే షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వ పరంగా ఇచ్చే ఆసరా చేయూత పెన్షన్ను ఇవ్వాలని తీర్మానించినారు. జిల్లా సలహాదారు లింగాల ఇమ్మానియేర్ ఈ కార్య క్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమారపు వీరస్వామి ,ములుగు జిల్లా కన్వీనర్ ఎనగందుల కుమార్ , కవ్వంపల్లి అనిల్ కుమార్, భూపాలపల్లి ఇంచార్జ్ శంకర్ ,వరంగల్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ వరంగల్ నగర కన్వీనర్, హనుమకొండ జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి తామస్ ,గుర్రం యాదగిరి, మామిడిపల్లి అశోక్, జనగామ జిల్లా కన్వీనర్ భకి కొమురయ్య, డెక్క ప్రభాకర్ , దక్క యాకయ్య ,తదితరులు జిల్లా నలుమూలల నుండి 100 మంది కార్యకర్తలు హాజరైనారు.